క్లుప్తంగా

దివ్యాంగులకు సర్టిఫికెట్ల ప్రదానం



హన్మకొండ అర్బన్: సదరం క్యాంపునకు హాజరై అర్హత సాధించిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు చేతుల మీదుగా సర్టిఫికెట్లను సోమవారం ప్రదానం చేసినట్లు డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. మీసేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్న 759 మంది దివ్యాంగులకు డిసెంబర్ 6, 7 తేదీల్లో ఎంజీఎం హాస్పిటల్, రీజినల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో సదరం క్యాంపు నిర్వహించినట్లు శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. క్యాంపులో 612 మంది అర్హత సాధించగా, వారికి సర్టిఫికెట్లు అందజేసినట్లు పేర్కొన్నారు.

ట్రాఫిక్ హోంగార్డు నిజాయితీ



రామన్నపేట: ఖిలా వరంగల్‌కు చెందిన కొమ్ము సరిత అనే మహిళ సోమవారం తన బ్యాగ్‌ను బట్టలబజార్‌లో పోగొట్టుకుంది. ఈక్రమంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు మోహిన్.. సదరు బ్యాగ్‌ను బాధిత మహిళకు అందించి తన నిజాయితీని చాటుకున్నాడు. కాగా, ఆ బ్యాగ్‌లో 7,500 నగదు, మెట్టలు ఉన్నాయి.

కేటీఆర్‌పై 'రాజనాల' అభిమానం



వరంగల్ చౌరస్తా: నాటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి కేటీఆర్ బాధ్యతలు చేపట్టి 1,500 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, శాప్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి తన అభిమానాన్ని చాటుకున్నారు. వరంగల్ చౌరస్తాలోని గీత భవన్ పక్కన ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం 1,500 కొబ్బరికాయలు కొట్టారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలెపాక ప్రసాద్, కుంభం శివపటేల్, రవి, సతీష్, జశ్వ, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

'మన బడి' పనుల పరిశీలన



మడికొండ: మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మడికొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సోమవారం పరిశీలించారు. రూ.50లక్షల వ్యయంతో కొనసాగుతున్న టాయ్‌లెట్లు, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట డీఈలు, ఏఈలు, పాఠశాల హెచ్‌ఎంలు సంధ్యారాణి, మల్లారెడ్డి, స్థానికులు ఉన్నారు.

మార్కండేయ శోభాయాత్రను విజయవంతం చేయాలి



దేశాయిపేట: పద్మశాలీల కులదైవమైన భక్తమార్కండేయ శోభాయాత్రను విజయవంతం చేయాలని వరంగల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆడెపు రవీందర్ కోరారు. పోచమ్మమైదాన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24న సాయంత్రం ఓసిటీలోని సీతారామచంద్రస్వామి దేవాలయం నుంచి ప్రారంభమై హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానం వరకు శోభాయాత్ర జరుగుతుందని వివరించారు. సమావేశంలో పద్మశాలీ సంఘాల నాయకులు కుసుమ సతీష్, వద్నాల నరేందర్, గోరంటల రాజు, బైరి శ్యాంసుందర్, కుమారస్వామి, రమేష్, రవీందర్, నగేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ర్యాలీ

మడికొండ: అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట మండలం రాంపూర్‌లో అంగన్‌వాడీ సెంటర్‌ల ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆడపిల్లలను కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. సూపర్‌వైజర్ సీతారాం నాయక్, ఏఎన్‌ఎంలు వసంత, సంగీత, అంగన్‌వాడీ టీచర్లు శారద, మంజుల, జ్యోతి, పద్మ, స్వరూప, సంధ్య, ఆర్పీలు, ఆశ వర్కర్లు, పిల్లల తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



వరంగల్ ఎల్‌బీనగర్‌లో నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు



హసన్‌పర్తి: జాతీయ నేతల వేషధారణలో..



నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నగర వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తుచేసుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



పోతన విజ్ఞాన పీఠంలో..



కాజీపేట సోమిడిలో..



హనుమకొండ చౌరస్తాలో..



చింతల్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో..



హనుమకొండలో సైకిల్ వాకర్స్ సభ్యులు

బాధిత మహిళలకు అండగా 'సఖి'

కరీమాబాద్: సఖి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సఖి సోషల్ కౌన్సిలర్ ఎండి.నూర్జహాన్ అన్నారు. ఉర్సు గుట్ట బొడ్రాయి ప్రాంతంలోని షాసన్పూర్, ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ సెంటర్లలో మహిళల సమస్యలు, హక్కులు, రక్షణ చట్టాలు, వరకట్నం వేధింపులు, గృహహింస, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణాపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ బాధిత మహిళలు 181, 1098, 100, 0870



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సఖి బాధ్యులు, తదితరులు

–2935014 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వర్ణలత, జయ, సుహాసిని, సఖి సిబ్బంది నిర్మలాదేవి, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కేవీలో డ్రాయింగ్ పోటీలు



కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని కేంద్రీయ విద్యాలయ వరంగల్ పాఠశాలలో సోమవారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పరీక్షా పే చర్చ అనే అంశంపై కేవీలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో నగరంలోని జవహర్ నవోదయ, జేఎన్వీ, సెయింట్ పీటర్స్, తేజస్వీ, కేవీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకట్టుకునే కళాఖండాలు, పరీక్షా సమయంలో ఎదుర్కొనే ఒత్తిడిలను కళ్లకు కట్టేలా ఆవిష్కరించారు. అనంతరం విజేతలకు కేవీ ప్రిన్సిపాల్ మృదుల బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కేవీ ఆర్ట్ టీచర్ వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు



సదస్సులో మాట్లాడుతున్న సీఐ బాబులాల్

వరంగల్ చౌరస్తా: రహదారుల్లో ట్రాఫిక్‌కు చిరువ్యాపారులు అంతరాయం కలిగించవద్దని వరంగల్ ట్రాఫిక్ సీఐ బాబులాల్ సూచించారు. వరంగల్ స్టేషన్ రోడ్డు, బట్టలబజారులోని చిరువ్యాపారులతో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. చిరువ్యాపారులకు శాశ్వత స్థలాలు కేటాయించాలని సంఘం అధ్యక్షుడు గజ్జెల లింగమూర్తి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, సంఘం ప్రధాన కార్యదర్శి గద్దం సుధాకర్, ప్రతినిధులు సంగరబోయిన చందర్, గంగారపు స్వామి, షఫీ, ఖాజా, గోపి, సింగరపు జనార్దన్, జాహోరొద్దీన్ పాల్గొన్నారు.

ఎకనామిక్ వర్క్‌షాపు దోహదం



హన్మకొండ: దేశ ఆరోగ్యవంతమైన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి పీఆర్ఎస్ శాసన పరిశోధన సంస్థ దేశవ్యాప్తంగా శాసన సభ్యుల కోసం చేపట్టిన ఎకానమిక్ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. దేశ, రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య వ్యవహారాలపై దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభ్యుల కోసం పీఆర్ఎస్ శాసన పరిశోధన సంస్థ ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో రెండు రోజు పాటు జరగనున్న వర్క్‌షాపులో సోమవారం మొదటి రోజు వినయ్‌భాస్కర్ పాల్గొని మాట్లాడారు.

గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ సేవలు విస్తరించాలి

హన్మకొండ కల్చరల్: గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను మరింతగా విస్తరించాలని హైకోర్టు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, కౌన్సిల్ సభ్యుడు లయన్స్ పూర్వ గవర్నర్ దీపక్ బట్టాచార్జి అన్నారు. హనుమకొండలోని పీజేఆర్ గార్డెన్స్‌లో వనం గోపాల్‌రావు అధ్యక్షతన ఆదివారం రాత్రి జరిగిన ప్రాంతీయ సదస్సులో దీపక్ బట్టాచార్జి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను సంస్థలు ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ నూతన కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని సూచించారు. ఓరియంటల్ ఇన్సూరెన్స్ డీజీఎం మాథ్యూస్



మాట్లాడుతున్న దీపక్ బట్టాచార్జి

జార్జ్ మాట్లాడుతూ తమ కంపెనీ తరఫున సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌సి గోపాల్‌రావు, మాజీ గవర్నర్లు పొట్లపల్లి శ్రీనివాసరావు, ముచ్చా రాజిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జాన్‌బన్నీ, ఉప గవర్నర్లు వెంకటేశ్వరరావు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్సీ గోపాల్‌రావు, మాధవీలత దంపతులకు అవార్డులు అందజేశారు.

పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: ప్రభుత్వ పాఠశాల్లో పదో తరగతి చదువున్న విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వనున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,400 మంది విద్యార్థులకు 30రోజుల పాటు స్నాక్స్ అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సీఈఓ కయ్యెడ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజు, పర్వతగిరి జెడ్పీటీసీ సభ్యుడు సింగులాల్, కార్పొరేటర్ సిరంగి సునీల్, మన బడి - మన బాధ్యత నియోజకవర్గ కన్వీనర్ దోమ కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మణీంధర్‌నాథ్, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సర్క్యూట్ బోర్డుల తయారీకి దోహదం

కాజీపేట అర్బన్: ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల తయారీకి రెండు రోజుల వర్క్‌షాప్ దోహదపడుతుందని నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు తెలిపారు. నిట్ వరంగల్‌లోని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ (సీఆర్ఐఎఫ్) సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్(పీసీబీ) ప్రోటోటైప్ డిజైన్ వర్క్‌షాప్‌ను నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎలక్ట్రానిక్ చిప్‌లు భాగమైపోయాయన్నారు. చైనా, తైవాన్‌లు పీసీబీల తయారీలో ముందున్నాయని, నిట్ పీహెచ్‌డీ స్కాలర్లు పీసీబీల తయారీకి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నిట్ ప్రొఫెసర్లు సోమశేఖర్, ఆంజనేయులు, సుధాకర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవర్ధన్‌రావు

కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం శివనగర్‌లోని ఆర్య వైశ్య భవనంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనగర్‌లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, అర్చనలు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్నంపెల్లి శ్రీధర్, కె.శ్రీనివాస్, ఐత కృష్ణమూర్తి, శ్రీమన్నారాయణ, బట్టు సూరయ్య, వెంకటాద్రి, పురుషోత్తం, వంగపెల్లి అశోక్, రావికంటి అశోక్ పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో కుంకుమపూజ

హసన్‌పర్తి: వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పన దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తిలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సోమవారం కుంకుమపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు పెద్దసంఖ్యలో హాజరై పూజలు చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వాసవిక్లబ్ అధ్యక్షుడు చిదర కరమ్‌చంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్‌రావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ లక్ష్మణ్, క్లబ్ కార్యదర్శి శ్యాంసుందర్, కోశాధికారి పురవర్ధన్, సభ్యులుపాల్గొన్నారు.

రామన్నపేటలోని వాసవిమాత ఆలయంలో..

వరంగల్ చౌరస్తా: వరంగల్ రామన్నపేటలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం 24మంది ఆర్యవైశ్య పేద మహిళలకు రూ.300 చొప్పున పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థికి రూ.6,500 ఆర్థిక సాయం అందచేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యులకు పింఛన్లు అందజేస్తున్న ప్రతినిధులు

సంక్షిప్తంగా

ఆయుర్వేదంతో వ్యాధులు దూరం

కాశిబుగ్గ: ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయవచ్చని వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాల ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సూచించారు. వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు.

'నాయకుల తొత్తులుగా అధికారులు'

రామన్నపేట: రాజకీయ నాయకుల తొత్తులుగా కార్పొరేషన్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు ఆరోపించారు. 11వ డివిజన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా బాధితుల పక్షాన అధికారులు నిలవాలని, లేకుంటే ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

రాజకీయ కుట్రతోనే ఇళ్ల కూల్చివేత

వరంగల్: వరంగల్ ఎస్ఆర్‌నగర్‌లో కేతిరి సమ్మక్కకు చెందిన రెండు ఇళ్లను కూల్చివేయడం రాజకీయ కుట్రలో భాగమని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు ఆరోపించారు. ఈమేరకు కూల్చిన ఇళ్ల ప్రదేశాన్ని సోమవారం పరిశీలించారు.

శోభాయమానంగా శోభాయాత్ర

రామన్నపేట: సహస్రార్జున శోభవంశ క్షత్రియ (ఎస్ఎస్‌కే) సమాజ్ ఆధ్వర్యంలో బట్టల బజార్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పాపయ్యపేట చమన్‌లోని ఎస్ఎస్‌కే సమాజ్ భవన్ వరకు కాశీయాత్ర శోభాయమానంగా జరిగింది.

ప్రత్యేక అలంకరణలో నాగలింగేశ్వరుడు

కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దేవాలయంలోని సంతాననాగ లింగేశ్వరస్వామికి భక్తులు సోమవారం ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయిన వోలు సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో పండితులు ఆలయంలోని 29 దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించారు.

ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: మధ్యకోటలోని ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ దేవత విగ్రహ పునః ప్రతిష్ఠాపన మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్ మధ్యకోటలోని ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నేత బైరబోయిన దామోదర్‌యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఉమ ఆధ్వర్యంలో పట్నాలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కరీమాబాద్: మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు చెరువు మత్స్య పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గ అభినందన కార్యక్రమం ఉర్సు సీఆర్పీ భవన్‌లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సన్మానించారు.

పదోన్నతులకు భాషాపండితుల వినతి

విద్యారణ్యపురి: భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ రాష్ట్రీయ భాషాపండితుల పరిషత్తు బాధ్యులు కోరారు. ఈమేరకు సొల్లేటి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హనుమకొండ డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ రామ్‌కుమార్‌కు, అదనపు కలెక్టర్ సంధ్యారాణికి పలువురు బాధ్యులు వినతిపత్రాలు అందజేశారు.

రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయ భూములను ఆక్రమించిన వారి రిజిస్ట్రేషన్ రద్దుచేసి, వారిపై చర్యలు తీసుకోవాలని వినియోగదారుల మండలి జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు దేవాలయాన్ని కమిటీ సభ్యులు సోమవారం సందర్శించి అన్యాక్రాంతమైన అమ్మవారి దేవాలయ భూములను పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డు ఖిలా వరంగల్ పెట్రోల్ బంక్ జంక్షన్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఎంజీఎం ఆస్పత్రికి స్థానికులు తరలించారు.

బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజేందర్



వరంగల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహాసేన సంస్థ తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోడెపాక రాజేందర్ నియామకమయ్యారు. ఈమేరకు నియామక ఉత్తర్వులను జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్‌కుమార్ సోమవారం అందజేశారు.

పరపతి సంఘం నూతన కార్యవర్గం

హసన్‌పర్తి: ఎర్రగట్టు స్వామి పరపతి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనుగం సతీష్, ఉపాధ్యక్షుడిగా నంది శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నూతి శ్రీనాథ్, కోశాధికారిగా గంద్రాతి రాంబాబు, కార్యదర్శిగా వనపర్తి భీష్మాచారి, సలహాదారులతో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎమ్మెస్పీ పశ్చిమ ఇన్‌చార్జ్‌గా ఆశీర్వాదం

కాజీపేట: మహాజన సోషలిస్టు పార్టీ (ఎమ్మెస్పీ) వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా చిలువేరు ఆశీర్వాదాన్ని నియమిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్‌మాదిగ సోమవారం ఆదేశాలు జారీ చేశారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

ఖిలా వరంగల్: పీఆర్టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షుడు రఘు, ప్రధాన కార్యదర్శి సరిత ఆధ్వర్యంలో నూతన డైరీని ఎంఈఓ విజయ్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు.

కాశిబుగ్గ: మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) హనుమకొండ, వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆవిష్కరించారు.

కబ్జాకు యత్నం

హసన్‌పర్తి: ఎల్లాపురంలో నిరుపయోగంగా ఉన్న చేపల ఉత్పత్తి కేంద్రాన్ని కబ్జా చేసుకోవడానికి కొంత మంది వ్యక్తులు యత్నిస్తున్నారని, ఎల్లాపురంలో అంగడీ స్థలాన్ని అమ్మకానికి పెట్టారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని పరిరక్షించాలని కోరుతూ గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణికి సోమవారం విజ్ఞప్తి చేశారు.

భావ ప్రకటన స్వేచ్ఛను పరిరక్షించాలి



కాళోజీ కూడలిలో మానవహారం



కాశిబుగ్గ జంక్షన్‌లో..

హన్మకొండ: భావ ప్రకటన స్వేచ్ఛను పరిరక్షించాలని ప్రజా సంఘాల నాయకులు, భావ ప్రకటన జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. హనుమకొండలోని కాళోజీ కూడలిలో ఆయా పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు సోమవారం మానవహారం నిర్వహించారు. పార్టీలు, ప్రజాసంఘాలు, హేతువాద, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ: భావ ప్రకటన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైన ఉందని స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. కాశిబుగ్గ జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, హేతువాద సంఘం రాష్ట్ర నాయకురాలు రమాదేవి, సీపీఐ జిల్లా కార్యదర్శి రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మి ఓ వరం

మడికొండ: ఆడపిల్లల తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంలాంటివని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. కాజీపేట మండలం మడికొండలోని రాజరాజేశ్వరి గార్డెన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకాలు పేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని వివరించారు. పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, ఆవాల రాధికారెడ్డి, మునిగాల సరోజన, దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అందుకున్న చెక్కులతో లబ్ధిదారులు

నేడు 'రైల్వే ఇనిస్టిట్యూట్ క్రికెట్' ఫైనల్ మ్యాచ్

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే స్టేడియంలో రైల్వే ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ సోమవారం సెమీ ఫైనల్స్‌కు చేరింది. రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీ పి.రవీందర్ పాల్గొని టాస్‌వేసి బీడీసీఆర్ జట్టు – టీఆర్‌డీ మధ్య మ్యాచ్‌ను ప్రారంభించగా బీడీసీఆర్ జట్టు విజయం సాధించింది. అలాగే, సీసీసీ జట్టు – ఫ్రెండ్స్ 11 జట్ల మధ్య పోటీని ఏడీఈఈ ఎలక్ట్రికల్ మెయింటనెన్స్ రాజమోహన్‌రావు టాస్ వేసి ప్రారంభించగా సీసీసీ జట్టు విజయం సాధించింది. కాగా, మంగళవారం ఫైనల్స్ జరగనున్నాయి. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ జి.రాజేశ్వర్‌రావు, సభ్యులు రఘు, ప్రశాంత్, ప్రవీణ్, రవికిరణ్, సాయిరాజ్, సురేష్, మజ్దూర్ యూనియన్ కాజీపేట కో ఆర్డినేటర్ నాయిని సదానందం, నాయకులు ఆర్.సమ్మయ్య, రాజు, వేణు, రాజేందర్ పాల్గొన్నారు.

'కేసీఆర్, మోదీవి వినాశకర విధానాలు'

వరంగల్ చౌరస్తా: కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక వినాశకర విధానాల రూపకల్పనలో సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ ఇద్దరూ ఒకటేనని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. వరంగల్‌లోని అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (ఏఐసీటీయూ) వరంగల్ జిల్లా విస్తృత సమావేశం ఎండి.మాషూక్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భగా రమేష్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని అన్ని విధాలా ఆదుకోవాల్సిన పాలకవర్గాలు.. వారి శ్రమను దోచుకోవడానికే ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. దాంతో దారిద్రం, నిరుద్యోగం, ఆకలి చావులు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక, కర్షక హక్కుల రక్షణకు రాజకీయాలకతీతంగా ఐక్య ఉద్యమాలు చేయాలని సూచించారు. అందుకోసం అన్ని రంగాల్లో కార్మిక సంఘాలు నెలకొల్పి కార్మిక ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు.

ఏఐసీటీయూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఏఐసీటీయూ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండి.మాషూక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుంచు జగదీశ్వర్, కోశాధికారిగా సిరిబొమ్మల భాస్కర్, ఉపాధ్యక్షులుగా రాయినేని ఐలయ్య, నల్లెల రాజేందర్, కార్యదర్శిగా నలివెల రవి జటబోయిన నరసయ్యతో పాటు 15మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.